e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201


# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 04-9-2025 సంపుటి : 1 సంచిక :83 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## బలహీనంగా ఉన్న స్థానిక సంస్థలకు ఊతమిస్తాం

- ఆదాయార్జన ఆధారంగా పంచాయతీల కేటగిరీ
- ఆర్థిక వనరులు పెంచుకునేలా ప్రత్యేక కార్యాచరణ
- 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం చంద్రబాబు
- పంచాయతీ రికార్డుల ఆన్‌లైన్‌కు డిప్యూటీ సీఎం సూచన
- 2025-29 కాలానికి రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు



స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.

### తిరుమల క్యాంటీన్లకు కొత్త టెండర్లు, స్వామివారి సేవకులకు శిక్షణ

- రుచికరమైన ఆహారం కోసం కొత్త టెండర్లు
- ఆసుపత్రుల్లో భక్తుల సేవలు, శ్రీవారి సేవ ట్రైనర్ కార్యక్రమం
- ఎన్ఆర్ఐ భక్తుల సేవలు వినియోగించుకోవడానికి అవకాశం



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బి.ఆర్.నాయుడు మాట్లాడుతూ, తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్లకు టెండర్లు పిలుస్తామని తెలిపారు. బుధవారం తిరుమలలో ఈవో శ్యామలరావుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భక్తులకు మరింత రుచికరమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు.



### పర్యాటక రంగంలో అరకు కాఫీ, కూచిపూడి వంటి వాటి బ్రాండింగ్.

- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- టెంపుల్ టౌన్స్‌లో హోమ్ స్టేలు, టెంట్ హౌస్‌ల నిర్మాణం.
- మార్చి 2026 నాటికి 10 వేల గదులు అందుబాటులోకి.

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం సచివాలయంలో పర్యాటక శాఖపై సమీక్ష నిర్వహించిన ఆయన, టెంపుల్ టౌన్స్‌లో హోమ్ స్టేలను, ఇతర పర్యాటక ప్రాంతాల్లో టెంట్ హౌస్‌లను పెద్దఎత్తున ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మార్చి 2026 నాటికి రాష్ట్రంలో 10 వేల గదులు, 2029 నాటికి 50 వేల గదుల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పర్యాటక ప్రాజెక్టుల కోసం స్థలాలను గుర్తించాలని, అనంతపురంలో డిస్నీ వరల్డ్ సిటీ ఏర్పాటుకు ఆ సంస్థ ప్రతినిధులను సంప్రదించాలని తెలిపారు. కొండపల్లి ఖిల్లా వంటి ప్రాజెక్టులను దత్తత తీసుకునేందుకు ప్రైవేట్ భాగస్వాములను గుర్తించాలని, ఉండవల్లి గుహల వద్ద లైట్ అండ్ సౌండ్ షో, చింతపల్లిలో ఎకో టూరిజం, కుప్పంలో ఏనుగుల సఫారీ వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని సూచించారు. సూర్యలంక బీచ్ ఎక్స్‌పీరియన్స్ ప్రాజెక్టును రూ.97 కోట్లతో చేపడుతున్నామని, ఇది 2026 జూన్ నాటికి సిద్ధం అవుతుందని తెలిపారు.

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.



- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- పొగాకు, పత్తి కొనుగోళ్లపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష
- నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తి చేయాలి.
- రబీ సీజన్‌లో నల్లబర్లీ పొగాకు పండించకూడదని జీవో.
- కనీస మద్దతు ధరతో పత్తి కొనుగోలుపై సీసీఐ దృష్టి సారించాలి.
- అక్టోబర్ 1 నాటికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

రాష్ట్రంలో రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చూడాలని, సెప్టెంబర్ నెలాఖరుకు కొనుగోళ్లు పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో పొగాకు, పత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతు శ్రమ వృథా కాకుండా, పంటలు సమయానికి కొనుగోలు చేసేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతు ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చూస్తామని, వాణిజ్య కేంద్రాల్లో అవినీతి, ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించామని తెలిపారు.

### 'మధ్యాహ్న భోజనం'

వాహనాలపై పసుపు రంగు తొలగించండి: మంత్రి లోకేశ్




అమరావతి: విద్యారంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. నిన్న కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం సీకే దిన్నె హైస్కూల్‌లో అధునాతన అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్‌తో పాటు, సమీప పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తరలించే వాహనాలను మంత్రి ప్రారంభించారు. వాహనాలపై పసుపు రంగు ఉండటాన్ని గమనించిన లోకేశ్.. వెంటనే ఆ రంగు మార్చాలని కలెక్టర్‌కు సూచించారు. స్కూల్ ఎడ్యుకేషన్ కలర్ కోడ్ అయిన గ్రీన్, బ్రౌన్, రెడ్ కలర్స్ వాడాలని తెలిపారు.


### మద్యం కేసు..

వైకాపా నేతల ఇళ్లు, కంపెనీల్లో సిట్ తనిఖీలు



చిత్తూరు: ఏపీ మద్యం కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. వైకాపా నేత విజయానందరెడ్డి ఇళ్లు, కంపెనీల్లో సిట్ తనిఖీలు చేస్తోంది. చిత్తూరు బీవీరెడ్డి కాలనీలో, నలందానగర్‌లోని నిఖిలానంద అపార్టుమెంట్‌లో అధికారులు సోదాలు చేస్తున్నారు. విజయానందరెడ్డి 2024లో వైకాపా తరఫున పోటీచేసి ఓడిపోయారు. ఆయన్ను రెండ్రోజుల క్రితం విజయవాడ సిట్ కార్యాలయానికి పిలిచి విచారించారు. విజయానందరెడ్డి ఇంటి అడ్రస్సుతో సీబీఆర్ ఇన్‌ఫ్రా కంపెనీ ఉండటంపై అధికారులు ఆరా తీస్తున్నారు.

### ఇసుక అక్రమ తవ్వకాలపై విచారణ.. జేపీ వెంచర్స్ సంస్థ జరిమానా చెల్లించాలన్న సుప్రీం



దిల్లీ: గత ప్రభుత్వ హయాంలో ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టిందంటూ గతంలో జేపీ వెంచర్స్‌పై ఎన్జీటీ రూ.18 కోట్ల జరిమానా విధించింది. ఈ నగదును 2 వారాల్లో డిపాజిట్ చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఎన్జీటీ జరిమానాపై గతంలో విధించిన స్టేను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. నాగేంద్రకుమార్ దాఖలు చేసిన అఫిడవిట్‌ను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. అక్రమ ఇసుక తవ్వకాలపై కొంతకాలంగా నాగేంద్రకుమార్ న్యాయపోరాటం చేస్తున్నారు.

### రుషికొండ ప్యాలెస్‌ను మానసిక వైద్యశాలగా మార్చాలి: గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు



వార్తలు

04-09-2025

# వెంకటగిరి శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరకు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు ను పకడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్





వెంకటగిరిలో జరుగ నున్న పోలేరమ్మ జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జరిగిన సమావేశం లో స్థానిక ఎమ్మెల్యే శ్రీ కె.రామకృష్ణ మరియు ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజుతో కలసి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**

**బందోబస్తు, భద్రత చర్యలు పకడ్బందీగా ఉండాలి, జాతరను జయప్రదం చేద్దాం : ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**పోలేరమ్మ అమ్మవారి జాతర సందర్భంగా విధులు కేటాయించిన వారు సక్రమంగా విధులు నిర్వహించాలి : సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా**





వెంకటగిరి పోలేరమ్మ జాతర ఘనంగా నిర్వహించి ప్రశాంత వాతావరణంలో భక్తులకు దర్శనం కల్పించేలా పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖలు సమన్వయంతో చేపట్టి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.

బుదవారం వెంకటగిరి నియోజకవర్గం లోనీ పింజలి వీరయ్య కళ్యాణ మంటపం నందు కలెక్టర్ గారు వెంకటగిరి ఎమ్మెల్యే కొరుగొండ్ల రామకృష్ణ, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, మునిసిపల్ చైర్మన్ నక్కా భానుప్రియ, ఎంపీపీ తనూజా రెడ్డి, ఎ ఎం సి చైర్మెన్ విశ్వనాధ్, మరియు సంబంధిత శాఖల అధికారులతో కలిసి వెంకటగిరి పోలేరమ్మ జాతర ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల సెప్టెంబర్ 7 వ తేదీ నుంచి 11 వ తేది వరకు వైభవంగా జరిగే వెంకటగిరి పోలేరమ్మ జాతర నిర్వహించేందుకు ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని, ప్రభుత్వం ఈ పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందని, భక్తులకు పూర్తిస్థాయిలో ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం జరిగేలా చూడాలని తెలిపారు. అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ మధ్యనే వినాయక చవితి నిమర్జంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసినదని, క్యూ లైన్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపు లు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచడం, త్రాగు నీరు ఏర్పాటు తగినంత ఉండాలని, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా జనరేటర్ ఏర్పాట్లు చూడాలని, ఫైర్ సేఫ్టీ, బ్యారికేడ్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం, హెల్ప్ డెస్క్ తదితర ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ ఏర్పాటు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర మొదలుకొని ముగింపు రోజు వరకు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర సందర్భంగా అందరి సహకారంతో భక్తులకు అమ్మవారు దర్శనం కలిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జాతర సందర్బంగా అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేయాలని, విఐపి దర్శనాలు తగ్గించడం, జరుగుతుందని 300/- దర్శనం, ఉచిత దర్శనం క్యూ లు మాత్రమే ఏర్పాటు చేసేలా ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి అలంకరణ ప్రత్యేకంగా చేసేలా చర్యలు చేపడుతామన్నారు.. దర్శనం కోసం వచ్చే సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా దర్శన ఏర్పాట్లు ఉండాలని కల్పించాలని తెలిపారు. గతంలో కన్నా రేట్లు తగ్గించి రూ.300, మరియు ఉచిత దర్శనం వంటి ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. ప్రజలు అమ్మవారిని దర్శించుకుని వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఎస్పీ మాట్లాడుతూ.. శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, సీసీ కెమెరాల ఏర్పాటుతో కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించనున్నామని, పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ జాతర ను జిల్లా యంత్రాంగం సమన్వయంతో జయప్రదం చేద్దామని తెలిపారు.

సబ్ కలెక్టర్ గూడూరు మాట్లాడుతూ.. అన్ని శాఖలను సమన్వయము చేసుకుని పోలేరమ్మ అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ గీతా కుమారి, జిల్లా దేవదాయ శాఖ అధికారి రామకృష్ణారెడ్డి, వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితర అధికారులు పాల్గొన్నారు.



03.09.2025. వెంకటగిరిలో జరుగ నున్న పోలేరమ్మ జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జరిగిన సమావేశం లో స్థానిక ఎమ్మెల్యే శ్రీ కె.రామకృష్ణ మరియు ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజుతో కలసి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

# నాలుగు జిల్లాల బి సి సంక్షేమ అధికారులకు సెన్స్ డైజేషన్ కార్యక్రమం “

**...అధికారులు నిబద్ధతో, అంకిత భావంతో పనిచేయాలి**

**బి సి సంక్షేమ శాఖ కార్యదర్శి పి. సత్యనారాయణ పిలుపు**

**తిరుపతి, సెప్టెంబర్ 3 :**

రాయలసీమకు చెందిన తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాల్లోని వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ లోని జిల్లా అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులకు ఒక రోజు

“సెన్స్ డైజేషన్ కార్యక్రమం “ తిరుపతి తుడా ఆవరణం కచ్చపి ఆడిటోరియంలో బుధవారం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆ శాఖ ఎక్సఫిషియో కార్యదర్శి పి సత్యనారాయణ గారు మాట్లాడుతూ సంక్షేమ అధికారులు వసతి గృహ విద్యార్థుల సంక్షేమం కోసం, విద్యాభివృద్ధి కోసం పాటు పడాలని, వసతి గృహ విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి వారి బాగోగులు పట్టించుకోవాలని, సంక్షేమ అధికారులు పనిచేసే చోట నివసించాలని , వసతి గృహాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సంక్షేమ అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి సి సంక్షేమ డైరెక్టర్ ఏ. మల్లికార్జున మాట్లాడుతూ వసతి గృహాలలో ట్యూటర్లను నియమించి మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల, వసతి గృహ నిర్వహణ పట్ల అలక్ష్యం తగదని, విధి నిర్వహణలో అలసత్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతి గృహాలలో మెనూ తప్పకుండా అమలు చేయాలని, వసతి గృహ విద్యార్థుల చదువు పట్ల జాగరూకత కలిగి ఉండాలని కోరారు. వసతి గృహాల మరమ్మత్తులకు అవసరమైన నిధులు మంజూరు చేసామని, గతంలో పెండింగ్ బిల్లులు అన్నీ చెల్లించామని, ప్రతి వసతి గృహానికి ఇన్వెర్టర్, వంట పాత్రలు, నీటి శుద్ధ జల యంత్రాలు సరఫరా చేసామని, విద్యార్థులకు క్రీడా పరికరాలు, ఆట వస్తువులు సరఫరా చేస్తామమని, ఈ విద్యా సంవత్సరానికి దుప్పట్లు, కార్పెట్లు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ డి చంద్ర శేఖర్ రాజు మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులకు వారం వారం పరీక్షలు నిర్వహించి మూల్యాంకనం చేసి మంచి ఫలితాలు సాధించాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలకు వచ్చేలా పాటు పాడాలని కోరారు.

సంక్షేమ అధికారులకు జాగృతం చేయడానికి విచ్చేసిన పద్మావతి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ భువనేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులలో విద్యా నైపుణ్యాలు పెంపొందించాలని, అవగాహన మెలుకువలు కల్పించాలని కోరారు.

తిరుపతి స్విమ్స్ వైద్య కళాశాల గుండె వైద్య నిపుణులు ప్రొఫెసర్ వనజ మాట్లాడుతూ విద్యార్థులలో మంచి ఆరోగ్యం, యోగా, ధ్యానం, ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విమ్స్ డైరెక్టర్ శ్రీమతి రాఘవేంద్ర మీరా మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల పట్ల, చిన్న పిల్లల చట్టాలు, వారిని ఏ విధంగా చూసుకోవాలో, చిన్న పిల్లల పట్ల ప్రేమ ఆప్యాయతలు కలిగి ఉండాలని, వారికి రక్షణగా ఉండే చట్టాలపట్ల అవగాహన కలిగించారు.

ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా బి సి సంక్షేమ మరియు సాధికారతా అధికారి యం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి తిరుపతి, అన్నమయ్య, కడప, చిత్తూరు జిల్లాల వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ జాతర కోసం 40 లక్షల దేవాదాయ శాఖ నిధులు విడుదల చేసిన మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డి:::::



వెంకటగిరి శక్తి స్వరూపిణి,దక్షిణ భారత దేశ ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం... రాష్ట్ర పండుగలా ఎ˘ంనంగా నిర్వహించేందుకు ....దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో ....40 లక్షల %జ+ఖీ% నిధులను...వెంకటగిరి శ్రీ పోలేరమ్మ దేవస్థాన నిధులకు విడుదల చేశారు...

సెప్టెంబర్ 11 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ జాతరను... రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా గుర్తించి భక్తులు మనో భావాలకు మరింత పెద్దపీట వేసింది.....స్థానిక వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పోలేరమ్మ జాతర విజయవంతంగా నిర్వహించేందుకు... రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో 40 లక్షల నిధులు మంజూరు చేశారు ,...

గత ఏడాది పోలేరమ్మ జాతర కు 30 లక్షలు విడుదల కాగా. ఈ ఏడాది అదనంగా మరో పది లక్షలు కేటాయించి 40 లక్షలు రూపాయలు జమ చేయడం జరిగింది.

ఆధ్యాత్మిక పరిరక్షణ,

పోలేరమ్మ అమ్మవారి జాతరకు విచ్చేసే లక్షలాది భక్తుల కోసం పక్కాగా ఏర్పాట్లు కోసం ...

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎక్కడ ఉన్నా, తన ప్రత్యేక అభిమానం వెంకటగిరి నియోజకవర్గంపై ఉంటుందనే విషయం ఈ సందర్భం మరోసారి స్పష్టమైంది. ఆయన వ్యక్తిత్వం, సహృదయం, ప్రజల పట్ల ఉన్న మమకారానికి ప్రతీక గా పేర్కొంటూ అమ్మ వారి భక్తులంతా మంత్రి ఆనం ను అభినందిస్తున్నారు...

# నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించుటకు పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి, సెప్టెంబర్ 03:**

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆదేశించారు.



బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) జరిగిన సమీక్షలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో మే,2025 నుండి 2231 పరిశ్రమలకు గాను 2183 అనుమతులు ఇచ్చామని మరో 44 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 46 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 4.43 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 12, విద్యుత్ సబ్సిడీ 12, వడ్డీ రాయితీ 15, సేల్స్ టాక్స్ రాయితీ 4, స్టాంప్ డ్యూటీ 4, యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు.

పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని,ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్ ఆఫ్ ఇండియా అనేది భారతదేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు వార్షిక వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (%Business Reforms Action Plan) అంశాల ఆధారంగా ఆయా ప్రాంతాల వార్షిక వ్యాపార సౌలభ్యం యొక్క సూచిక. ఇది అమలు చేయడంలో రాష్ట్రాల పురోగతి ఆధారంగా భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమ, అంతర్గత వాణిజ్యం ప్రమోషన్ విభాగం ద్వారా రాష్ట్రాల ర్యాంకింగ్‌ను 2015 నుండి ఇవ్వ బడుతోందని,ఇది పెట్టుబడులను సంస్కరించడానికి, ఆకర్షించడానికి రాష్ట్రాల సుముఖతను ప్రతిబింబిస్తుందన్నారు. పారిశ్రామిక, వ్యాపార వర్గాలకు అనుకూల విధానాలు కలిగిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని తెలిపారు.

2024 సంవత్సరమునకు సంబందించిన ర్యాంకింగ్స్ కొరకై DPIIT సర్వే ను చేపట్టడము జరుగుచున్నదని, ఈ ప్రక్రియను EODB యందు సేవలు పొందిన వినియోగదారులకు వివరించుటకుగాను EODB OUTREACH WORK-SHOP ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ EODB నందు వివిధరకములైన సేవలను 18 ప్రభుత్వ శాఖల ద్వారా పొందటం జరుగుతుందని,ఈ విధానములో నూతన మార్పులు, రాష్ట్ర ప్రభుత్వము నూతనముగా చేపట్టిన సంస్కరణలు గూర్చి పరిశ్రమల శాఖ ప్రతినిధి గా వచ్చిన రాజా హర్ష పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశ్రమల ప్రతినిధులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, రవాణా శాఖ అధికారి మురళి మోహన్, ఎల్ డి ఏం రవి కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి వారి పల్లి బాధితులను పరామర్శించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి

రేణిగుంట (ఇప్పుడు రిపోర్టర్ )మండలం గుత్తి వారి పల్లి లో కలుషిత నీరు త్రాగడం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గారు, పంచాయతీ అధికారులను వెంటనే గుత్తి వారి పల్లె నందు పారిశుద్ధ్యం మరియు త్రాగునీటి వ్యవస్థలను మెరుగుపరచాలని అలానే ఆర్వో ప్లాంట్ వాటర్ ను పరీక్ష చేసి దానికి ప్రత్యామ్నాయ త్రాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



# అక్రమ మద్యం ఘటనలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆగ్రహం.

- నకిలీ మద్యం, ఎమ్మార్పీ ధరల ఉల్లంఘనలపై గ్రామాల నుంచి ఎంపీకి ఫిర్యాదులు.
- జిల్లా ఎక్సైజ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ.
- ఆక్రమార్కులపై కఠిన చర్యలకు ఆదేశం.

**గాయత్రి వార్తలు ఏలూరు, సెప్టెంబర్ 03:**
జిల్లాలో ఇటీవల మళ్లీ అక్రమ మద్యం కేసులు వెలుగు చూడటంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం జంగారెడ్డిగూడెం ప్రాంతంలో కల్తీ మద్యం బయటపడిన సంగతి తెలిసిందే. తాజాగా కొన్ని గ్రామాలలో అక్రమ మద్యం అమ్ముతున్న విషయం తన దృష్టికి రాగా, దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులతో మాట్లాడారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు కనిపించినా, కల్తీ మద్యం అమ్ముతున్నట్లు తెలిసినా సహించేది లేదన్నారు. జిల్లాను అక్రమ మద్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపీ కోరారు. ఎక్కడైనా బెల్టు షాపు గుర్తిస్తే వారికి మద్యం సరఫరా చేసిన మద్యం షాపు వారి లైసెన్స్ కూడా రద్దు చేయాలని ఎంపీ ఆదేశించారు. దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు మద్యం అమ్మేవారిపై కూడా దృష్టి పెట్టి కఠిన



చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. తక్కువ నాణ్యత ఉండే మద్యం తీసుకువచ్చి, అధిక ధర ఉండే బ్రాండ్ల సీసాలలో నింపి కొన్ని చోట్ల సరఫరా చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అటువంటివారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. ఆక్రమ మద్యం వెనుక ఎంత పెద్ద స్థాయి వ్యక్తులున్నా ఉపేక్షించవద్దని, కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, తన పార్లమెంట్ పరిధిలో ఎక్కడా మద్యం అక్రమాలు జరగడానికి వీల్లేదని, మరోసారి ఇలాంటి ఘటనలు తన దృష్టికి వస్తే, మంత్రి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళతానని, ఉదాసీనంగా వ్యవహరించే ఉన్నతాధికారులపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దీనిపై స్పందించిన జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్.. అన్ని చోట్లా తనిఖీలు చేపడుతున్నామని, అక్రమాలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారి కార్యాలయం, ఏలూరు.

# గుత్తి వారి పల్లెలో డయేరియా బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

- కూటమి ప్రభుత్వ వైఫల్యం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారుల నిర్లక్ష్యంపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం.
- పారిశుద్ధ్య లోపంతోనే డయేరియా వ్యాప్తి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**
శ్రీకాళహస్తి నియోజకవర్గం, రేణిగుంట మండలం గుత్తి వారి పల్లి గ్రామంలో ఇప్పటివరకు 70 మంది గ్రామస్తులకు డయేరియా వ్యాధి వ్యాప్తి చెందింది అందులో ఒకరు మృతి చెందారు. కావున బాలాజీ హాస్పిటల్ నందు వైద్యం పొందుతున్న గ్రామస్తులను బుధవారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



స్వయంగా హాస్పటల్ కు విచ్చేసి వారి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం వల్లే డయేరియా వ్యాధి వ్యాప్తి చెందిందని ఆయన ఆరోపించారు. గతంలో మీ ఇంటికే డాక్టర్ వంటి వినూతన కార్యక్రమాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొనసాగించే వాళ్ళని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఇంటికి డాక్టర్, సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆషా వర్కర్లు వారానికి ఒకసారి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ రికార్డులలో ఆరోగ్య సమస్యలను నమోదు చేసేవారని కానీ నేడు ఆంధ్ర రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని ఎక్కడ చూసినా విష జ్వరాలు ఆరోగ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి, సిద్ధగుంట సుధాకర్ రెడ్డి,గంగారి రమేష్, శ్రీను,ప్రభాకర్,గంగయ్య,గణేష్ రెడ్డి, గుణ శేఖర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,నగేష్,రఫీ ఉల్లా,మంజుల,ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులే ఆర్థిక రంగానికి బలం - బీమాల భాస్కర్ ముదిరాజ్


**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:**
విశ్వంలోని ప్రతీ జీవికి ఆయువును అందిస్తూ, తమ శక్తియుక్తులను ధారపోసి ప్రకృతిని కాపాడుకుంటూ అటు ఆహార ధాన్యాలను, ఇటు వృక్ష సంపదను ఉత్పత్తి చేసే రైతులే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు బలం అని తంగేళ్ళ పాలెం, పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు అమాస రాజశేఖర్ రెడ్డిని చిత్తూరు లోని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతుకు ఏడాదికి రూ.20000 ఆర్థిక భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు కేంద్రం సాయంతో అన్నదాత సుఖీభవ నిధులు ఒక్కో రైతుకు రూ.7000 తొలి విడతగా నేడు విడుదల చేయనుండటం రైతులకు భరోసా కలిగించే అంశమని హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జెండా లోనే నాగలి గుర్తును పొందుపరిచారని, మన ప్రతి అజెండా రైతు సంక్షేమమే ధ్యేయంగా ఉంటుందని, అన్నదాత తోనే దేశ ప్రగతి సాధ్యం అని నమ్మిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. కాయ కష్టం చేసి పండించిన తమ పంటలను ప్రభుత్వం సేకరించి, వారికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తే, వాటి కోసం రైతులు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితిని గత వైసిపి ప్రభుత్వం తీసుకొని



వచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, తొట్టంబేడు మండల యువజన విభాగం అధ్యక్షుడు చంద్రబాబు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ అధికారి చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా డా.వై.సుబ్రహ్మణ్య శర్మ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు జడ్.పి.హెచ్.ఎస్ లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డా. వై. సుబ్రహ్మణ్య శర్మ గారిని ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక చేసింది. వివరాల్లోకి వెళ్లినట్లయితే శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామానికి చెందిన తండ్రి జనార్ధనరావు, తల్లి సుగుణమ్మ కుమారుడే సుబ్రహ్మణ్య శర్మ. ఈయన 2002వ సంవత్సరంలో ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయుడిగా నియమితులై, 2009లో భౌతిక శాస్త్ర పాఠశాల సహాయకుడిగా పదోన్నతి పొందారు. విద్యార్థుల కోసం స్వయం అభ్యాస పాఠ్యసామగ్రి రూపకల్పన, గణిత పాఠ్యపుస్తక రచనలో ఆయన భాగస్వామ్యులయ్యారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక సైన్స్ ప్రదర్శనలు, విజ్ఞాన సదస్సుల్లో తన విద్యార్థులను ప్రోత్సహించి ప్రతిభ చూపేలా తీర్చిదిద్దారు. పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేసినందుకు 2019లో జాతీయ హరిత పాఠశాల పురస్కారం అందుకున్నారు. 2023లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా గెలుచుకున్నారు. భౌతిక శాస్త్రంలోని క్లిష్టమైన అంశాలను ప్రయోగాల ద్వారా



సులభంగా బోధించడంలో ఆయన నిపుణులు. విద్యార్థులకు విజ్ఞాన పట్ల ఆసక్తి పెంచేందుకు వివిధ విజ్ఞాన క్లబ్‌లు, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్లు, ప్రదర్శనల్లో తన శిష్యులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అనేక విజయాలు సాధించేలా ప్రోత్సహించారు. విద్యారంగానికి ఆయన అందించిన విశిష్టమైన సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఈ ఏడాది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని ఆయనకు ప్రకటించింది.

# చంద్రబాబును కలిసిన టిడిపి నేత రెడ్డివారి గురువారెడ్డి

**అమరావతి, గాయత్రి వార్తలు:**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలసి మొదటిసారి ముఖ్యమంత్రి అయి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శ్రీకాళహస్తీశ్వర తీర్థప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. శ్రీకాళహస్తిలో బీసీ వర్గాలు ఎక్కువగా ఉండటం వలన కమ్యూనిటీ భవనానికి 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని, అదేవిధంగా వన్ని రెడ్డి కులస్తులకు వన్ని రెడ్డి భవనానికి ఒక ఎకరా స్థలం కేటాయించి, ఆ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. శ్రీకాళహస్తిలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, నియోజకవర్గ స్థాయి సమస్యలు వంటి అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్లు సమాచారం. పార్టీ కార్యకర్తల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై సీఎం ప్రత్యేకంగా సూచనలు చేసినట్లు తెలిసింది.



# కావలి రూరల్ మండలం పెదరాముడుపాలెం గ్రామానికి చెందిన కాటంగారి చిన్నోడు ఉత్తరక్రియల కార్యక్రమం

**కావలి : గాయత్రి వార్తలు**
బుధవారం వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..



# గణపతి హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల దంపతులు


**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



ఈ రోజు శ్రీకాళహస్తి పట్టణం కుమారస్వామి తిప్ప వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సిద్దులయ్య, హరి లు ఏర్పాటు చేసిన గణపతి హోమం నందు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు అన్నదాన కార్యక్రమం లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలు వడ్డించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులు పిలుపు మేరకు ఈ హోమానికి వచ్చామని లోకాకళ్యాణం కోసం ఈ హోమం జరిగిందని ఈ హోమం లో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నమని తెలిపారు

# కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారి కటాక్షం పొందండి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు**
శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు రాతిపనివారి వీధి, బహుదూర్ పేటలో వెలసి ఉన్న శ్రీశ్రీ కరిమారియమ్మ దేవికి 11వ వార్షికోత్సవానికి భక్తులందరూ మీ కుటుంబ సభ్యులతో కలిసి రావాలని ఆలయ భక్త బృందం కోరారు. ముఖ్యంగా సెప్టెంబర్ 5 వ తేదీన వ్యాపారం, వివాహాది, ఉద్యోగం, లక్ష్మీ కటాక్షం కొరకు దంపతుల సమేతంగా కుంకుమార్చన కార్యక్రమం జరుపబడునని ఆ తర్వాత మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని చివరగా రాత్రి 7:00కి అమ్మవారి ఊరేగింపు ఉత్సవం ఉంటుందని ఆలయ భక్త బృందం కోరారు.


ఓం శ్రీ శక్త్యైనమః
శ్రీశ్రీశ్రీ కరిమారియమ్మ 11 వ వార్షికోత్సవ
ఆహ్వాన పత్రిక

స్వస్తిశ్రీ విశ్వావసునామ సం॥, దక్షిణాయణం భాద్రపదమాసం శుక్ల త్రయోదశి తిథికి సరియగు 5-09-2025 వ తేది శుక్రవారం ఉదయం శ్రీకాళహస్తి, బహదూరుపేటలో, రాతిపనివారివీధి, వెలసియున్న శ్రీశ్రీశ్రీ కరిమారియమ్మ దేవికి విశేషంగా పూజ, హోమం దంపతీ సమేతంగ కుంకుమార్చన, అభిషేకాది కార్యక్రయాలు విశేషంగా జరుపబడును. కావున భక్తమహాశయులందరూ విచ్చేసి పై కార్యక్రమములలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆదేవియొక్క కృపాకటాక్షములు పొందగోరుచున్నాము.

కార్యక్రమ వివరములు :

| | |
|---|---|
| 4-09-2025 గురువారం | సా॥ 7.00 గం॥లకు కలశస్థాపన, గణపతిపూజ పుణ్యహవచనం, హోమం, |
| 5-09-2025 శుక్రవారం | ఉదయం 6.00 గం॥లకు ద్వితీయకాల పూజ, హోమం, |
| 5-09-2025 శుక్రవారం | ఉదయం 8.00 గం॥లకు దంపతి సమేతంగా కుంకుమార్చన, పూజ హోమం, వ్యాపారము, వివాహాది, ఉద్యోగ, లక్ష్మీకటాక్షం కొరకు |
| | ఉదయం 10.00 గం॥లకు పూర్ణాహుతి, అభిషేకం, తదుపరి ధూప, దీప, నైవేద్యాలు జరుపబడును. మధ్యాహ్నం 1.00 గంటకు అన్నదానం, సా॥ 7.00 గం॥లకు (అమ్మవారి ఊరేగింపు ఉత్సవము) |

గమనిక: భక్తులు పై కార్యక్రమానికి పాల్గొని అమ్మవారికార్యక్రమాన్ని జయప్రదం చేయుమనవి.
ఇట్లు
శ్రీశ్రీశ్రీ కరిమారియమ్మ భక్తబృందం
బహదూరుపేట, రాతిపనివారివీధి, శ్రీకాళహస్తి. సెల్ : 9966259281

# గుత్తి వారి పల్లి బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



రేణిగుంట మండలం గుత్తి వారి పల్లెలో కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న బాధితులను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మంగళవారం ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను సంప్రదించిన ఆయన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆ తరువాత ఆయన పంచాయతీ అధికారులకు గుత్తి వారి పల్లెలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు త్రాగునీటి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆర్వో ప్లాంట్ ద్వారా సరఫరా అవుతున్న నీటిని పరీక్షించి, అవసరమైతే ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

# చిన్న వ్యాపారాలకు మేలు చేసేలా GST సంస్కరణలు: నిర్మలమ్మ

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జీఎస్టీ సంస్కరణలు చిన్న వ్యాపారాలకు మేలు చేస్తాయని తెలిపారు.**

చెన్నైలో సిటీ యూనియన్ బ్యాంక్ 120వ వార్షికోత్సవంలో మాట్లాడిన ఆమె, జీఎస్టీ మండలి సమావేశం సెప్టెంబర్ 3, 4 తేదీల్లో జరుగుతుందని, కొత్త మార్పులు ఆర్థిక వ్యవస్థను మరింత విస్తృతంగా, పారదర్శకంగా మార్చుతాయని చెప్పారు.




చిన్న వ్యాపారాలపై నిబంధనల భారం తగ్గుతుందని, వృద్ధికి తోడ్పడతాయని వెల్లడించారు.

# గణేష్ మండపాల వద్ద రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాం..డాక్టర్ బాలు

- గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలవాలి..
- గణేష్ మండపాల వద్ద రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాం..
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**గాయత్రి వార్తలు:** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా యువత గణేష్ మండపాలను ఏర్పాటు చేసి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాయని అదే విధంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలవాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న గణేష్ మండపాల నిర్వాహకులను యువతను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ యువత రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని రక్తదానం చేయడం అంటే ఇతరుల ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవడమే అనే విషయాన్ని యువత గుర్తించాలని అన్నారు.రక్తదానం చేసే వారిలో గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు రావని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేయడం జరిగిందని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతులైన యువత రక్తదానం చేయడానికి అవకాశం ఉంటుందని గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన యువజన సంఘాలు యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని,కనీసం 30 మంది రక్తదాతలు ఉన్నట్లయితే రక్తదాన శిబిరాలను వారి యొక్క గణేష్ మండపం వద్దనే ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను వారి యొక్క యువజన సంఘాల పేరు మీద ఇవ్వడానికి కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలనుకునే గణేష్ మండపాల నిర్వాహకులు 9492874006,88973 49872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలవాలి..గణేష్ మండపాల వద్ద రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాం..ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా యువత గణేష్ మండపాలను ఏర్పాటు చేసి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాయని అదే విధంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలవాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న గణేష్ మండపాల నిర్వాహకులను యువతను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ యువత రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని రక్తదానం చేయడం అంటే ఇతరుల ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవడమే అనే విషయాన్ని యువత గుర్తించాలని అన్నారు.రక్తదానం చేసే వారిలో గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు రావని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేయడం జరిగిందని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతులైన యువత రక్తదానం చేయడానికి అవకాశం ఉంటుందని గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన యువజన సంఘాలు యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని,కనీసం 30 మంది రక్తదాతలు ఉన్నట్లయితే రక్తదాన శిబిరాలను వారి యొక్క గణేష్ మండపం వద్దనే ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను వారి యొక్క యువజన సంఘాల పేరు మీద ఇవ్వడానికి కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలనుకునే గణేష్ మండపాల నిర్వాహకులు 9492874006,88973 49872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

# ముఖ్య మంత్రి సభకు దమ్మపేట కాంగ్రెస్ నాయకులు.




**గాయత్రి వార్తలు:** అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం, బెండాల పాడు, గ్రామంలో,ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ ప్రారంభ మహోత్సవానికి విచ్చేయుచున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బారీ బహిరంగ సభ కు దమ్మపేట.మండలం నలుమూలల నుండి సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు దమ్మపేట గ్రామ అధ్యక్షులు చిన్న శెట్టి చిట్టిబాబు,పగడాల రాంబాబు,చిన్న శెట్టి గోపి, పసుమర్తి వీర వెంకటేశ్వరరావు,(చినబాబు ) చిన్న శెట్టి మధు, పసుమర్తి వీర రాఘవులు( పెద్దబాబు) కక్కిరాల రమేష్,కందుల వెంకటేశ్వరరావు,రొయ్యల కుమార్, దాస్రోజు రాంబ్రహ్మం,దేవయ్య,నాగేంద్ర, కార్యకర్తలు,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు,అభిమానులు, కార్యకర్తలు.తదితరులు తరలివెళ్ళినారు.



**గాయత్రి వార్తలు:** తాటుకూరు కొమ్ము పంచాయతీ జగన్నాధపురం గ్రామంలో స్మార్ట్ కొత్త రేషన్ కార్డులు వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ గారు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు NDA కూటమి కార్యకర్తలు బెజవాడ మురళి బేత మల్లి పాల్గొన్నారు

# ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి.మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం

**గాయత్రి వార్తలు:** సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ముఖ్య నాయకులు సమావేశం.దమ్మపేట పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో జిల్లా కార్యదర్శి సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగింది ఈ.సమావేశంలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు. డాక్టర్ మిడియం బాబూరావు హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జరిగిన అక్రమ అరెస్టు లను ఖండించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రుగొండ మండలం పాడు పర్యటన ఉన్న నేపథ్యంలో సిపిఎం నాయకులు ప్రజాసంఘాల నాయకులను తెల్లవారుజామున నుండి ఇండ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేయడాన్ని మీడియం బాబురావు, ఖండించారు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు,అన్నవరపు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఏ నబీ. భూక్య రమేష్ పిట్టల అర్జున్ నాయకులు జంగల్ వెంకటరత్నం పెద్దిని వేణు సత్య సుల్తానా మరియు ఇతర కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో ఉంచాలని తెలిపారు ముఖ్యమంత్రి .పర్యటన సిపిఎం పార్టీ స్వాగతించిందని అలాగే జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కారానికై ఈ పర్యటన ఉపయోగపడుతుందని సిపిఎం భావించింది అని తెలియజేశారు ముఖ్యమంత్రి ని కలిసి ముఖ్యమైన ప్రజా సమస్యలు వివరించడానికి అనుమతి కూడా అడిగాము నిరాకరించారని ఇది ఎక్కడ ప్రజాస్వామ్యం అని నిత్యం ప్రజల గురించి ప్రజాస్వామ్యం గురించి కమ్యూనిస్టుల గురించి గొప్పగా మాట్లాడే ముఖ్యమంత్రి తన పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులను ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయటం ఎంతవరకు న్యాయమని జిల్లా ముఖ్యమంత్రి వస్తున్నప్పుడు ప్రజా సమస్యలు తెలియజేసే హక్కు ప్రతిపక్షాలకు ప్రత్యేకించి పోరాటాలు చేసే వామపక్ష పార్టీలకు ఉంటుందని ఆ హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం కాల రాసిందని విమర్శించారు

# సుబ్బరామిరెడ్డి మృతి పట్ల తలపా దామోదరం రెడ్డి సంతాపం



**శ్రీ కాళహస్తి, గాయత్రి వార్తలు సెప్టెంబర్ 3:** వైఎస్సార్ వీరాభిమాని నిడిగింటి సుబ్బరామిరెడ్డి హఠాన్మరణం పట్ల శ్రీ కాళహస్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిన్న సుబ్బరామిరెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ, సుబ్బరామిరెడ్డి ఆకస్మిక మరణం ఎంతో బాధాకరం. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు.కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట నియోజకవర్గం అదృష్టం చేసుకుంది ఎమ్మెల్యే జారె





- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగటం శుభదాయకం


**గాయత్రి వార్తలు:** చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేతులతో స్వయంగా ప్రారంభోత్సవం చేసి లబ్ధిదారులకు అందజేసారు అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ప్రారంభించారు తరువాత దామరచర్లలో జరిగిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,జిల్లా ఇన్‌ఛార్జ్ మరియు క్రీడాశాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి పీవి గౌతమ్,ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు,కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు వివిధశాఖల ఉన్నతాధికారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు,పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు,కోరం కనకయ్య, మట్టా రాగమయి,మాలోత్ రాందాస్ నాయక్,సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

# కావలి పట్టణం 32వ వార్డు



**కావలి: గాయత్రి వార్తలు** భవానీ పురం లోని కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు సంబందించిన పోస్టర్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు బుధవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కోరారు..

# గృహిణి ఆత్మహత్య.. కేసు నమోదు



**గాయత్రి వార్తలు:** అమీన్పూర్లోని హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలో ఈరోజు విషాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. స్థానికంగా నివాసం ఉండే గృహిణి పార్వతి (31) ఉరేసుకుని చనిపోయింది. మృతురాలికి విష్ణువర్ధన్ (7), సాత్విక్ (6) ఇద్దరు కుమారులు. భర్త వెంకట కోటేశ్వరరావు సాఫ్ట్వేర్ ఉద్యోగి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.




**గాయత్రి వార్తలు** ది 3 9.2025 ఈరోజు వేలేరుపాడు మండలం లో స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి సంస్మరణ సభలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మరియు అఖిలపక్ష నాయకులు